జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 7 మే 2026 పేజీలు : 14







2 లో..

సింగిల్ విండో పాత పాలకవర్గం బాధ్యతలు స్వీకరణ

### గత పాలకుల వైఫల్యాలను చక్కదిద్దుతున్నాం...

# సంయమనం పాటించండి

కాస్త ఇబ్బంది ఉండొచ్చు..

భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది

ఊరి బయట నుండి వెళ్లాల్సిన జాతీయ రహదారి... పట్టణం నడిబొడ్డు నుండి వేసిన తప్పిదం ఎవరిదో గుర్తించాలి

డివైడర్ల ఏర్పాటులో అందరి సలహాలు తీసుకుంటాం

- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్




2 లో..



## విద్యతోనే విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు

–ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్

విద్యతోనే విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు ఉంటుందని హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ తెలిపారు.

2 లో..

### దివ్యాంగులకు సహాయ

# ఉపకరణాల పంపిణీ






**భువనగిరి, మే 6(ప్రజాజ్యోతి న్యూస్)**

జిల్లా మహిళా, శిశు, వికలాంగుల ,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులు,వయోవృద్ధులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం దివ్యాంగులకు దశలవారీగా ఉపకరణాలు అందజేస్తోందని, ఇంకా పొందని వారికి త్వరలో అందజేస్తామని తెలిపారు. పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ఉద్యోగాలు, విద్య, గృహాలు తదితర రంగాల్లో రిజర్వేషన్లు కల్పించడం ద్వారా వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ, ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ చేయడం మంచి పరిణామమని అన్నారు. జిల్లాలో దివ్యాంగుల కార్పొరేషన్ ద్వారా 68 మంది, అలింకో ద్వారా 518 మందికి ఉపకరణాలు పంపిణీ చేశారు. మొత్తం సుమారు 600 మంది దివ్యాంగులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సింగిల్ విండో పాత పాలకవర్గం బాధ్యతలు స్వీకరణ

**నాంపల్లి, మే, 06 (ప్రజా జ్యోతి)**

:ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాత పాలకవర్గాన్ని కొనసాగించాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు మండల కేంద్రంలో మళ్ళీ పాత పాలకవర్గం బుధవారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ గా గట్టుపల్లి నర్సిరెడ్డి మరియు డైరెక్టర్ లు బాధ్యతలు స్వీకరించినారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు అధికారులతో సంప్రదించి ఇబ్బందులు లేకుండా నిరంతరం కృషి చేస్తామన్నారు. రైతులకు మళ్ళీ సేవ చేసే అవకాశం వచ్చినందుకు వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ వెంకటరెడ్డి ఆదిరెడ్డి, తావూరియా, బెల్లి సత్తయ్య, యాలాద్రి, సత్యనారాయణ, హరీష్ రైతులు మరియు కార్యాలయ సిబ్బంది సీఈవో నితీష్ కుమార్, పాల్గొనడం జరిగింది .అనంతరం మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించడం జరిగింది.

# విద్యతోనే విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు

## –ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్

**హుజూర్ నగర్, మే 06 (ప్రజా జ్యోతి):**

విద్యతోనే విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు ఉంటుందని హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ తెలిపారు. బుధవారం పట్టణంలోని గోవిందపురం నందు 8వ వార్డు కౌన్సిలర్ కోలా ఉదయభాను, మహాత్మ జ్యోతిరావు పూలే సంక్షేమ సంఘం అధ్యక్షులు కోలా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 10 వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో శ్రీనివాసులు ,మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ లు హాజరై విద్యార్థులను శాలువాలతో సన్మానించి 1000 రూపాయలు చొప్పున నగదు బహుమతి, మెమొంటో లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు దేశం గర్వించదగిన ఐఏఎస్, ఐపీఎస్లలుగా రాణించాలని, విద్యతోనే విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు కలుగుతుందన్నారు. ప్రతిభ ఎవరి సొంతం కాదని అది ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసు, ఫోటు ఉపేందర్, పాలడుగు ధనంజయ, గొర్రె వీరబాబు, గొట్టే శ్రీనివాసు, ఇందిరాల రామకృష్ణ, ఉదారి పృథ్వి, బండి భాస్కర్, దాసరి పున్నయ్య, కోటమ్మ, గొట్టేముక్కల రాములు, బాపనపల్లి వేణు, బండి జ్యోతి, జెట్టి ప్రసాదు, బొప్పని నాగరాజు, రెంటాల కిషోర్, పాస్టర్ దేవిడ్ రాజు, కె, అలేఖ్య, , ఆసోదు శ్రీనివాసు సామరాజు, సిద్దు పాల్గొన్నారు.

# ఒకే ఒక్క ఓటుతో మాజీమంత్రి ఓటమి

**చెన్నై,**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ సృష్టించిన ప్రభంజనంలో పలువురు చిత్తయ్యారు. విజయ్ నేతృత్వంలోని ఆ పార్టీ 108 సీట్లు సాధించి.. అత్యధిక స్థానాలు గెలిచిన పార్టీగా అవతరలించింది. డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు తర్వాత స్థానాల్లో నిలిచాయి. అయితే విజయ్ వేవ్‌లో డీఎంకే నేతలు చెల్లాచెదురయ్యారు. ఆ రాష్ట్ర సహకార శాఖ మాజీ మంత్రి కేఆర్ పెరియకరుప్పన్ అనూహ్య రీతిలో ఓటమిపాలయ్యారు. ఆయన కేవలఅం ఒకే ఒక్క ఓటు తేడాతో ఓటమి చెందారు. తిరుప్పత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తమిళగ వెట్రి కజగం పార్టీ నుంచి సీనివాస సేతుపథి పోటీ చేశారు. అయితే తాజా ఫలితాల్లో టీవీకే నేతకు 83, 375 ఓట్లు పోలయ్యాయి. ఇక రెండవ స్థానంలో పెరియకరుప్పన్‌కు 83,374 ఓట్లు పడ్డాయి.

# గత పాలకుల వైఫల్యాలను చక్కదిద్దుతున్నాం... సంయమనం పాటించండి

### కాస్త ఇబ్బంది ఉండొచ్చు.. భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది

### ఊరి బయట నుండి వెళ్లాల్సిన జాతీయ రహదారి... పట్టణం నడిబొడ్డు నుండి వేసిన తప్పిదం ఎవరిదో గుర్తించాలి

### డివైడర్ల ఏర్పాటులో అందరి సలహాలు తీసుకుంటాం

### – ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, మే 06,( ప్రజాజ్యోతి ):**

గత పాలకుల తప్పుడు నిర్ణయాలు, వైఫల్యాలను ప్రణాళిక బద్ధంగా చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని ప్రజలు సంయమనంతో సహకరించాలని కోరారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ )అన్నారు.బుధవారం స్థానికంగా మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో అందరూ ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య ట్రాఫిక్. ఈ సమస్య ఈ రోజు పుట్టింది కాదు. గత పదేళ్ల కాలంలో జరిగిన పాలకుల వైఫల్యాలు, దూరదృష్టి లేని నిర్ణయాల ఫలితమే ఈ రోజు మనం అనుభవిస్తు న్న ఈ నరకమన్నారు.

**గత తప్పిదాలు – నేటి ఇబ్బందులు :-**

గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే తీసుకున్న కొన్ని ముందుచూపు లేని నిర్ణయాలే నేడు మనకు శాపంగా మారాయన్నారు. కోదాడ--జడ్చర్ల జాతీయ రహదారిని పట్టణం బయట నుంచి కాకుండా, ఊరి మధ్యలో నుంచి తీసుకెళ్లడం ఎంతవరకు సమంజసం అన్నారు. మున్సిపల్ అధికారులు, నాటి నాయకులు కమర్షియల్ కాంప్లెక్సులకు పార్కింగ్ స్థలం లేకుండా, కనీస నిబంధనలుపాటించకుండా అనుమతులు ఇచ్చారు. ఆ స్వార్థం నేడు ట్రాపిక్ రూపం లో సామాన్య ప్రజల ప్రాణాల మీదకు వస్తోందన్నారు . అప్పట్లో ఆర్ అండ్ బి అధికారులు రెండు స్పష్టమైన ప్రతిపాదనలు ఇచ్చారు. ఒకటి ఈదులగూడెం బయటి నుండి బైపాస్ ఏర్పాటు చేయడం, రెండోది శ్రీనివాస్ నగర్ మీదుగా ప్రత్యామ్నాయం చూపడం. కానీ, ఆనాడు వాటిని బుట్టదాఖలు చేసి, కేవలం తమ స్వలాభం కోసం పట్టణం మధ్యలోకి జాతీయ రహదారిని తీసుకొచ్చారు మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు.ఆయనహయాంలోనే, సాగర్ రోడ్ పరిధిలోని ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించాలంటే విగ్రహాల తొలగింపు,డివైడర్ల పునర్నిర్మాణం తప్పనిసరని అధికారులు స్పష్టంగా నివేదికలు ఇచ్చారు.అప్పట్లోనే ఈ మార్పులు చేసి ఉంటే నేడు ప్రజలకు ఈ స్థాయి ఇబ్బందులు ఉండేవి కావన్నారు.పట్టణంవేగంగా విస్తరిస్తున్న నేపథ్యం లో,పాత పద్ధతులను పక్కన పెట్టి శాస్త్రీయంగా రోడ్ల అభివృద్ధి చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అధికారులు సూచించిన మార్పులను అమలు చేయడం ఇప్పుడు అనివార్యంగా మారిందన్నారు. నా లక్ష్యం ట్రాపిక్ సమస్యల శాశ్వత పరిష్కారమన్నారు. ?నేను మీ ప్రతినిధిగా చెబుతున్నాను నాకు రాజకీయాల కంటే ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు.ఎవరో చేసిన తప్పులకు ప్రజలు ఇబ్బంది పడుతుంటే చూస్తూ ఊరుకోలేన న్నారు.అభివృద్ధి అంటే కేవలం రోడ్లు వేయడం మాత్రమే కాదని,ఆ రోడ్డు మీద ప్రయాణించే మనిషి క్షేమంగా తన ఇంటికి చేరుకోవడమన్నారు.

**భవిష్యత్తు కార్యాచరణ:-**

పట్టణంపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గించడానికి అవసరమైతే కొత్త బైపాస్ నిర్మాణంపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానన్నారు .ట్రాఫిక్ రీ-డిజైన్ చేయిస్తామని, సిగ్నలింగ్ వ్యవస్థను, పార్కింగ్ సమస్యను శాశ్వతంగా చక్కదిద్దేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు ప్రజల సలహాలను,సూచనలను పరిగణనలోకి తీసుకుంటానన్నారు.రాజకీయ ఆరోపణలు చేయడం నా ఉద్దేశం కాదు.కానీ, గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరగకూడదు.నాటి పాలకులు ప్రజల ఇబ్బందుల కంటే తమ ప్రయోజనాలే మిన్న అనుకున్నారు.కానీ నా లక్ష్యం ఒక్కటే మిర్యాలగూడ ప్రజల క్షేమన్నారు. అందరి సహకారంతో, రాజకీయాలకతీతంగా ఈ గందరగోళాన్ని చక్కదిద్ది, రాబోయే రోజుల్లో మిర్యాలగూడను ఒక ప్రణాళికాబద్ధమైన పట్టణంగాతీర్చిదిద్దుతానని హామీఇస్తున్నానన్నారు.

# రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించాలి

## మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తిరుపతమ్మ

**కోదాడ టౌన్, మే 06 (ప్రజా జ్యోతి):**




రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి అధిక దిగుబడిని సాధించాలనీ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తిరుపతమ్మ పేర్కొన్నారు బుధవారం రైతు వారోత్సవాల పురస్కరించుకొని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు... పంటల వైవిధ్యం పెంపు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైస్ చైర్మన్ బషీర్ మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కమిటీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షేక్ బషీర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేవరైతులు మల్లేశ్వరి, వ్యవసాయ ఏ డి ఏ ప్రశాంతి, ఏవో పాలెం రజని, వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ రాహుల్, పిఎసిఎస్ చైర్మన్లు డైరెక్టర్లు, రైతులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ స్కూల్ కీర్తిని చాటిన పూర్వ విద్యార్థులు -- టాపర్లకు సన్మానం



**ఆత్మకూర్ ఎం మే 6 ( ప్రజా జ్యోతి)**

ఇటీవల విడుదలైన 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పూర్వ విద్యార్థులను బుధవారం ఘనంగా సన్మానించారు. 500కు పైగా మార్కులు సాధించి పాఠశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థులు ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. ఈ విద్యార్థులు బ్రిలియంట్ పాఠశాలలో 7వ తరగతి వరకు చదివి, అనంతరం ఉన్నత విద్య కోసం గురుకుల,మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో కొనసాగి అద్భుత ఫలితాలు సాధించడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పి. పూర్ణచందర్ రాజు విద్యార్థులను శాలువాలతో సత్కరించి మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ పావని కోటేశ్వరి, ఉపాధ్యాయులు సూర్య, రజిత, వైష్ణవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శ్రీకారం -- యువత ఆయన మార్గంలో నడవాలి

**మునగాల మే 06 (ప్రజాజ్యోతి):-**

సూర్యాపేట జిల్లా మునగాల మండలం సీతానగరం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులకు ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని పడిశాల నాగరాజు ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ గారి వ్యక్తిత్వం, ఆలోచనలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం పేదలు, అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా రూపొందించబడిందని, అదే రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాల ఫలాలను పొందుతున్నారని అన్నారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను ఆయన సమాజానికి అందించారని వివరించారు. ప్రస్తుతం యువత అంబేద్కర్‌ను కేవలం విగ్రహాలకే పరిమితం చేయకుండా, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి జీవితంలో ముందుకు సాగాలని నాగరాజు సూచించారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు



చేయడం అభినందనీయమైన విషయం అయినప్పటికీ, ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన గౌరవం చెల్లించగలమన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి ముత్యాలు, పుల్లూరి ఉపేందర్, శివాజీ, పరిశరములు, ఉదయ్, వినయ్, వెంకన్న, శివ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి కేటీఆర్ కు లేదు

## ప్రజల విశ్వాసంతో సీఎంగా ఎదిగిన రేవంత్ రెడ్డి

## విమర్శలకంటే అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలి

## మీరు కట్టిన ప్రాజెక్టులలో మీ కుటుంబానికి ఎంత వాట ఉందో చెప్పాలి

## ప్రభుత్వాన్ని, సీఎంను విమర్శిస్తే రాజకీయంగా వేటాడి సమాధి కడతాం

## కేటీఆర్ పై విరుచుకపడ్డ ఎమ్మెల్యే మందుల సామెల్

**తుంగతుర్తి, మే 6,(ప్రజా జ్యోతి):**

సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి కేటీఆర్ కు లేదని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మండిపడ్డారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు మీడియాతో మాట్లాడుతూ... పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులను నయవంచన చేసిన నాయకులే నేడు రైతు సమరభేరి పేరుతో సభలు పెట్టడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. మీ ప్రభుత్వ హయాంలో కట్టిన ప్రాజెక్టులలో నీకు నీ చెల్లె కవితకు, బావకు, మీ అన్నకు ఎంత వాట ఉందో ప్రజల ముందు చెప్పాలని సవాల్ విసిరారు. నాడు మలిదశ తెలంగాణ ఉద్యమం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారులను అణిచివేసి వారిని దూరం పెట్టి నీ కుటుంబం పదవులు అనుభవించి తెలంగాణ రాష్ట్రాన్ని మొత్తం లూటీ చేసిందని విమర్శించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కేటీఆర్ కు తెలివి లేదని మాట్లాడిన వాటికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నీ తోడబుట్టిన చెల్లెనే నీకు తెలివి లేదు? సోయి లేదనీ విమర్శిస్తుంటే సమాధానం




చెప్పలేని దద్దమ్మవు నువ్వు అని అన్నారు. ఏం రోజైతే టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ అని పెట్టారో ఆ రోజే మీరు మీ బొంద మీరే తొవ్వుకొని అందులో మీరు పడ్డారని అన్నారు. రైతులను కాపాడడానికి ప్రాజెక్టులు కట్టింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గాని.. రేవంత్ రెడ్డి పైన గాని ఆచితూచి మాట్లాడకుంటే.. మీ వెంట పడతాం మిమ్మల్ని రాజకీయంగా వేటాడి సమాధి కడతామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా నాయకులు రేగటి రవి, వివిధ మండలాల సర్పంచులు,అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చాన్స్ మిస్ -- ఛాన్స్ హిట్... కాంగ్రెస్‌లో వర్గాల కిక్

**మునగాల, మే 06 (ప్రజాజ్యోతి):-**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ప్రస్తుతం గందరగోళాన్ని దాటి గజిబిజిగా మారిపోయిందని చెప్పడం అతిశయోక్తి కాదు. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడినప్పుడల్లా కదిలే నాయకులు, అసలు అవకాశాలు వచ్చినప్పుడు మాత్రం వెనుకంజ వేయడం కార్యకర్తల్లో తీవ్ర అసహనాన్ని రేపుతోంది. "అవకాశం వచ్చినప్పుడు కనిపించరు... తర్వాత పదవుల కోసం పోట్లాడతారు" అనే విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.ఒక వర్గం నాయకులు చేతికి వచ్చిన అవకాశాన్ని కూడా వదులుకుని, తర్వాత బాధపడుతున్న తీరు చూస్తే ఇది రాజకీయ అనుభవహీనతా? లేక నిర్లక్ష్యమా? అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. అదే సమయంలో మరో వర్గం మాత్రం అదే అవకాశాన్ని అందిపుచ్చుకుని, పార్టీ బలోపేతం కంటే వ్యక్తిగత ఆధిపత్యం పెంచుకోవడంపైనే దృష్టి పెట్టింది. ఎదుటి వర్గాన్ని పూర్తిగా అణగదొక్కాలనే ధోరణితో వ్యవహరిస్తూ, "పార్టీ అంటే మేమే" అన్నట్టు ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఈ వర్గపోరు ఇప్పుడు సాధారణ విభేదాల స్థాయిని దాటి, పార్టీని లోపల నుంచే బలహీనపరుస్తోంది. నాయకులు పరస్పరం ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ, కార్యకర్తలను కూడా వర్గాలుగా విడగొడుతున్నారు. ఫలితంగా గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలు స్తంభించిపోయే పరిస్థితి ఏర్పడింది. "కాంగ్రెస్‌లో పనిచేస్తే ఎదగలేం" అనే నిరాశ కార్యకర్తల్లో రోజురోజుకు పెరుగుతోంది.ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ అంతర్గత యుద్ధం ప్రత్యర్థి పార్టీలకు వరంగా మారుతోంది. కాంగ్రెస్ నాయకులే తమ చేతులతో ప్రత్యర్థులకు బలం చేకూర్చుతున్నారనే విమర్శలు రాజకీయ వర్గాల్లో గట్టిగా వినిపిస్తున్నాయి. ఇతర పార్టీలు మాత్రం ఈ గందరగోళాన్ని చాకచక్యంగా ఉపయోగించుకుంటూ తమ స్థావరాన్ని బలోపేతం చేసుకుంటున్నాయి.కార్యకర్తల ఆవేదన అయితే మరింత తీవ్రంగా ఉంది. "మేము కష్టపడి పార్టీ కోసం పనిచేస్తే, పై నాయకులు మాత్రం తమ స్వార్థాల కోసం పార్టీని పణంగా పెడుతున్నారు" అని వారు బహిరంగంగానే మండిపడుతున్నారు. నాయకత్వం తక్షణమే జోక్యం చేసుకుని ఈ వర్గ రాజకీయాలకు చెక్ పెట్టకపోతే, రాబోయే ఎన్నికల్లో పార్టీకి గట్టి దెబ్బ తప్పదనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి.మొత్తానికి, మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ప్రత్యర్థులతో పోరాడటానికి కాకుండా, సొంత మనుషులతోనే యుద్ధం చేస్తోందనే భావన బలపడుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే, పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడం ఖాయం అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



# రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

## - పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, మే 06 (ప్రజాజ్యోతి):**




రైతులకు ధాన్యం కొనుగోలు సమయంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు బ్యాంకుల ద్వారా దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంట రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే సహకార సంఘాలు, ఎఫ్‌పీఓల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడమే కాకుండా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ ఇందిరా ప్రియదర్శిని, మండల వ్యవసాయ అధికారి శైలజ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీరామ్, మంజుల, లింగస్వామి, కొండమడుగు ఎల్లస్వామి, రావుల జంగయ్య, పెద్దల చక్రపాణి, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుక్క దానయ్య, డైరెక్టర్లు మద్ది చంద్రారెడ్డి, నల్లకిష్టమ్మ, సిద్ధగోని రాజమల్లేష్ గౌడ్, సీఈవో బాల్ రెడ్డి, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

# హరీష్ రావు పర్యటనను ఘనంగా జయప్రదం చేద్దాం

**మునగాల, మే 06 (ప్రజా జ్యోతి):**



బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, శాసనసభ పక్ష ఉపనేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటనను పార్టీ శ్రేణులు ఘనంగా జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. గురువారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశానికి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కోదాడకు వెళ్తూ మార్గమధ్యంలో ఉదయం 10 గంటలకు మునగాల మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించనున్నారని చెప్పారు. అదేవిధంగా మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని వివరించారు. అనంతరం కోదాడలో మధ్యాహ్నం జరిగే నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొని పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారని తెలిపారు. కావున మండల వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు మరియు హరీష్ రావు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై గురువారం ఉదయం మునగాల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికి పర్యటనను విజయవంతం చేయాలని తొగరు రమేష్ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలతో ప్రజలకు మెరుగైన సేవలు

### ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ కోదాడ యూనిట్ ఆఫీస్ లో సేవలు వేగవంతం చేయాలి

### గుడిబండ లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్పోర్ట్ యూనిట్ ఆఫీసును ప్రారంభించిన ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎన్ వాణి

**కోదాడ టౌన్, మే 06 (ప్రజా జ్యోతి):**






ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ఉమ్మడి నల్గొండ జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ డాక్టర్ ఎన్ వాణి అన్నారు. బుధవారం కోదాడ మండలం పరిధిలోని గుడిబండ లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ కోదాడ యూనిట్ ఆఫీస్ కార్యాలయ భవనాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. అద్దె భవనాల్లో తరచు కార్యాలయాలను మార్చడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతారని సొంత భవనాల ఏర్పాటుతో ప్రజల సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం కలుగుతుందన్నారు. కోదాడ యూనిట్ కార్యాలయంలో ప్రజలకు మెరుగైన సేవలను అందించాలన్నారు. విశాలమైన స్థలంలో ప్రశాంత వాతావరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. హుజూర్ నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోతి సంపత్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ల సహకారంతో కోదాడ రవాణా శాఖ యూనిట్ కార్యాలయానికి రెండు ఎకరాల భూమి కేటాయింపుతో కొత్త కార్యాలయం కార్యాలయం ఏర్పాటుకు అవకాశం కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ఎస్ జయప్రకాష్ రెడ్డి, కోదాడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని షేక్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి ఆర్ చరణ్, గుడి బండ సర్పంచ్ నాగయ్య, పలు రాజకీయ పార్టీల నాయకులు, సిబ్బంది ఉన్నారు.

# జహంగీర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన సుదగాని హరి శంకర్ గౌడ్

**ఆత్మకూర్ (ఎం), మే 6 (ప్రజా జ్యోతి):**

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన వార్త విలేఖరి పొన్నగని జహంగీర్ గౌడ్ వారి మాతృమూర్తి గాని చంద్రకళ ఇటీవల మృతి చెందిన . ఈ విషయం తెలుసుకున్న సుధాగాని ఫౌండేషన్ చైర్మన్ సుధాగాని హరి శంకర్ గౌడ్ బుధవారం జహంగీర్ గౌడ్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతురాలి చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



# శ్రీ బాలాజీ ఏజెన్సీ కంపెనీ తరుపున అన్నదానం

**నార్కట్ పల్లి,మే 05( ప్రజా జ్యోతి):**

శ్రీ బాలాజీ ఏజెన్సీ కంపెనీ 3సంవత్సరాలు పూర్తి అయిన సందర్బంగా వారి పాట్నర్స్ 100 మందికి నిరుపేదలకు, నిస్సయులకు,బాటసారులకు, మనం స్వచ్ఛంద సంస్థలో 551 రోజున ఈ సంస్థలో అన్నదానం చేయడం చాలా సంతోషం గా ఉన్నదని పాట్నర్ ప్రోప్రేటర్ పర్నె శ్రీనివాస్ రెడ్డి, యానాల పద్మ రెడ్డి, మరియు పాట్నర్స్ కొండేటి శ్రీనివాస్ రెడ్డి (ంజూతీ) మేడి భద్రయ్య, పర్నె శ్రీధర్ రెడ్డి, తెలిపారు.మందుటెండలో రోడ్డు మీద నిస్సహాయులు చాలామంది ఉన్నారు అని మనమే చేయూత ను ఇవ్వాలి, మన ఇంట్లో చిన్న సంతోషకరమైన విషయం అయిన 10మంది పేదల ఆకలికీ తోడు కావాలి అని మా కంపెనీ 3వ సంవత్సరం ద్వారా తెలుపుతున్నాం అని అన్నారు.



# జగత్‌పల్లిలో సంప్రదాయాల సందడి... శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు



**భూదాన్ పోచంపల్లి, మే 06 (ప్రజాజ్యోతి)**

మండలంలోని జగత్‌పల్లి అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ శైలజ, సూపర్వైజర్ పద్మ హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ ఇట్టామోని గీతా మహేశ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ఉడుతల భవాని కోటీశ్వర్ గౌడ్, సరళా కిరణ్ గౌడ్, ఉడుతల జ్యోతి భాస్కర్ గౌడ్ ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను అంగన్వాడీ టీచర్ బి. జయలక్ష్మి అంజయ్య చేపట్టారు. ఈ సందర్భంగా వార్డ్ సభ్యులు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కోదాడ తహశీల్దార్ వాజిద్ అలీకి అకస్మిక బదిలీ

## నూతన తహసిల్దార్ గా సంతోష్ కిరణ్

## కలెక్టరేట్‌కు బదిలీ

**కోదాడ టౌన్, మే 06( ప్రజా జ్యోతి):**

కోదాడ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న వాజిద్ అలీకి ఆకస్మికంగా బదిలీ ఉత్తర్వులు జారీ అయినట్లు సమాచారం. ఆయనను కలెక్టరేట్‌కు బదిలీ చేసినట్లు అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది. గత రెండేళ్లుగా కోదాడ తహశీల్దార్‌గా పనిచేస్తూ పరిపాలనలో చురుకైన పాత్ర పోషించిన వాజిద్ అలీకి హఠాత్తుగా బదిలీ జరగడం విశేషంగా మారింది.ప్రస్తుతం ఈ బదిలీ వ్యవహారం రెవెన్యూ శాఖలో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా బదిలీలు సీజన్‌కు అనుగుణంగా జరుగుతుంటే, ఈసారి ఎలాంటి ముందస్తు సంకేతాలు లేకుండానే ఉత్తర్వులు రావడం పలు అనుమానాలకు తావిస్తోంది. అంతర్గత పరిపాలనా కారణాలా? లేక ఇతర ఒత్తిళ్ల ఫలితమా? అన్న చర్చలు ఉద్యోగ వర్గాల్లో వినిపిస్తున్నాయి.ఇక వాజిద్ అలీ స్థానంలో గతంలో అనంతగిరి తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసిన సంతోష్ కిరణ్‌ను నియమించనున్నట్లు సమాచారం. అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉన్నప్పటికీ, కొత్త తహశీల్దార్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.ఈ పరిణామంతో కోదాడ రెవెన్యూ వ్యవస్థలో మార్పులు చోటుచేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. కొత్త అధికారితో పరిపాలన ఎలా ఉండబోతుందన్న ఆసక్తి స్థానిక ప్రజల్లో నెలకొంది.




# ప్రయాణికుల భద్రతకై ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి మానవత్వం

**కోదాడ టౌన్,మే 6 (ప్రజాజ్యోతి):**

కోదాడ పట్టణంలోని రహదారులు ప్రమాదాలకు నిలయంగా మారుతున్న తరుణంలో, కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి తన విధి నిర్వహణలోనే కాకుండా సామాజిక బాధ్యతలోనూ ముందున్నానని నిరూపించుకున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రమాదకరంగా మారిన గుంతను ఆయన స్వయంగా దగ్గరుండి పూడ్చివేయించి పలువురి ప్రశంసలు అందుకున్నారు. ?వివరాల్లోకి వెళ్తే కోదాడ నుండి గుడిబండకు వెళ్లే ప్రధాన రహదారిలో గఫూర్ మేస్త్రి షెడ్ ఎదురుగా గత కొంతకాలంగా ఒక భారీ గుంత ఏర్పడింది. ఈ రహదారి ఆర్ అండ్ బి శాఖ పరిధిలోకి వస్తుంది. నిత్యం వేలాది వాహనాలు ప్రయాణించే ఈ రోడ్డుపై ఉన్న గుంత కారణంగా ఇప్పటికే పలువురు వాహనదారులు కిందపడి గాయపడ్డారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ గుంత కనిపించక ద్విచక్ర వాహనదారులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారు.

**?ముందుకొచ్చిన ట్రాఫిక్ ఎస్ఐ:**

సంబంధిత శాఖాధికారుల దృష్టికి వెళ్లినా ఫలితం లేకపోవడంతో, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి వినూత్నంగా స్పందించారు. బుధవారం సాయంత్రం ఆయన



స్వయంగా ఘటనా స్థలానికి చేరుకుని, సిమెంట్ మరియు కాంక్రీటు మిశ్రమంతో ఆ గుంతను పూడ్చివేయించారు.వాహనదారులు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రయాణించేలా చర్యలు తీసుకున్నారు.కేవలం చలాన్లకే పరిమితం కాకుండా, ప్రజల ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశంతో ఎస్ఐ అంజిరెడ్డి చూపిన ఈ చొరవపై స్థానికులు మరియు వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రాణాపాయం పొంచి ఉన్న చోట, బాధ్యతగా వ్యవహరించి గుంతను పూడ్చివేయించిన ట్రాఫిక్ ఎస్ఐ మరియు వారి సిబ్బందిని స్థానికులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

# ప్రజలకు చేరువైన రవాణా సేవలు

## గుడిబండలో ఆర్టీవో యూనిట్ ఆఫీస్ ప్రారంభం

## కార్యాలయాన్ని ప్రారంభించిన డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ డాక్టర్ వాణి

## ?సొంత భవనాలే ప్రభుత్వ లక్ష్యం..

## రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న నిర్మాణ పనులు

## కోదాడ ఎంవీఐ జిలానీ కృషిపై అధికారుల ప్రశంసల జల్లు

**కోదాడ రూరల్, మే 6 (ప్రజాజ్యోతి):**

కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో రవాణా శాఖ నూతనంగా ఏర్పాటు చేసిన యూనిట్ కార్యాలయం బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ డాక్టర్ వాణి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించారు.?అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా అన్ని ప్రభుత్వ శాఖలు సొంత భవనాల నుంచే విధులు నిర్వహించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందించడమే తమ ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్టీవో కార్యాలయాలకు స్థలాలను ఎంపిక చేసి, పక్కా భవనాల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు.?కోదాడ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ వాహన రిజిస్ట్రేషన్లు, లైసెన్సులు మరియు ఇతర రవాణా సంబంధిత పనుల కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకే గుడిబండలో ఈ యూనిట్ ఆఫీస్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు డాక్టర్ వాణి వెల్లడించారు. "ఇకపై కోదాడ ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. అన్ని సేవలు ఇక్కడే లభిస్తాయి" అని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యాలయం ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన కోదాడ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జిలానీని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.?ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో గుడిబండ గ్రామ సర్పంచి మందుల నాగయ్య, కోదాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, ఉప సర్పంచి ఇర్ల జయసింహా రెడ్డి, వార్డు సభ్యులు ఖాజా గౌడ్, సక్రు, రమాదేవి, ప్రేమ్ చందు, సీఎం శ్రీను, మాదాసి నాగరాజు, కరుణాకర్, పవన్, రాందాస్, బాబు, జోసెఫ్ మరియు ఆర్టీవో పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా ! రాష్ట్ర సమాచార హక్కు కమీషనర్ అయోధ్య రెడ్డి

**మోత్కూరు, మే 6 (ప్రజా జ్యోతి):**

జర్నలిస్టులకు ఏలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకవస్తే వారి సమస్యల కోసం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి అన్నారు. బుధవారం మోత్కూరు కు ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన వచ్చిన అయోధ్య రెడ్డికి స్థానిక విశ్రాంతి భవనం లో టి.యు.డబ్ల్యూ.జే (ఐజేయు) మండల శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ రెండు కళ్ళుగా పని చేస్తూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకు వస్తున్నారని తెలిపారు. సమాచార హక్కు చట్టంపై ప్రజలలో అవగాహన పెంపొందించడంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ



సభ్యులు వెలిమినేటి జాహంగీర్, సీనియర్ జర్నలిస్టులు ఎస్. ఎన్ .చారి , కాగితాల నర్సిరెడ్డి, టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు దబ్బేటి సోంబాబు, మండల అధ్యక్ష , కార్యదర్శులు ఆకవరం శ్రీనివాసులు, మాశెట్టి వెంకన్న, స్థానిక జర్నలిస్టులు చేపూరి అనిల్, గుండు ప్రసాద్, ఎం.డి.షాకీర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కూరెళ్ళ విష్ణు, దాసగాని చంద్రయ్య, చింతల నర్సయ్య పాల్గొన్నారు.

# ధాన్యం తూకాల్లో రైతులపై దోపిడీ -- రాస్తారోకతో ఆగ్రహం వెల్లువ




**భూదాన్ పోచంపల్లి, మే 06 (ప్రజాజ్యోతి)**

పట్టణంలోని సీతవాని గూడెం, రేవనపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను తూకాల్లో మోసం చేస్తున్నారని సిపిఎం నాయకులు ఆరోపించారు. అదనపు తూకం వేయకపోతే లారీలను రైస్ మిల్లులలో అన్‌లోడ్ చేయడం లేదని సాకుగా చూపుతూ రైతుల నుండి ఎక్కువ ధాన్యం తీసుకుంటున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ విమర్శించారు. ఈ సమస్యపై బుధవారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోక నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, అధికారులు పలుమార్లు హెచ్చరించినా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మార్కెట్ నిర్వాహకుల పేరుతో అదనపు తూకం వేయాలని రైతులపై ఒత్తిడి తెస్తూ నష్టపరుస్తున్నారని ఆరోపించారు. సమాచారం అందుకున్న పోలీసులు, తహసీల్దార్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. తహసీల్దార్ స్పందిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా అదనపు తూకం వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయినప్పటికీ కొందరు నిర్వాహకులు "ఎవరికైనా చెప్పుకోండి" అనే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వర్షాలు పడే అవకాశాన్ని చూపిస్తూ ధాన్యం త్వరగా అమ్ముకోవాలంటే అదనపు తూకం ఇవ్వాల్సిందేనని రైతులను బెదిరిస్తున్నారని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని రైతులకు న్యాయం చేయాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మంచాల మధు, బుగ్గల లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, సత్తిరెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి, షాహిద్ అలీ, చుక్క రజినీకాంత్, పాల్గొన్నారు.

# చైర్మన్గా బాధ్యతలు స్వీకరణ.

**నడిగూడెం, మే 6, ప్రజా జ్యోతి:**

నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ గా కొల్లు రామారావు, పాలకవర్గం బుధవారం బాధ్యతలు చేపట్టారు. నూతన పాలకవర్గాలను ఎన్నిక చేసేంతవరకు పాత పాలకవర్గాలనే కొనసాగించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో పాత పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టాయి. జిల్లా సహకార సంఘం అధికారి కోర్టుకు సంబంధించిన ఉత్తర్వులను స్థానిక సహకార సంఘం సీఈవోకు పంపగా చైర్మన్, డైరెక్టర్లకు అందజేయగా బాధ్యతలు చేపట్టారు. ఈ




సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని, రైతులకు వర్షాకాలానికి సంబంధించిన విత్తనాలు ఎరువుల కొరత లేకుండా చూస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో సీఈఓ కరుణాకర్ రెడ్డి, సిబ్బంది ఉపేందర్, శ్రీను, బీరవెల్లి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు

# దళిత బంధు నిధులు అడ్డుకోవద్దని ఎమ్మెల్యేతో లబ్ధిదారుల వాగ్వివాదం

**మోత్కూరు, మే 6 (ప్రజా జ్యోతి):**

గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తమకు మంజూరు చేసిన దళిత బంధు నిధులను తమకు చెందకుండా అడ్డుకోవద్దని లబ్ధిదారులు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తో బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో వాగ్వివాదానికి దిగారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు సంబంధించిన 254 కుటుంబాలు దళిత బంధు నిధులు రావడం కోసం ఎదురు చూస్తున్నాయని తెలిపారు. బ్యాంకు ఖాతాల్లో మూడు లక్షల రూపాయలు ఫ్రీజ్ కావడం జరిగిందని వాపోయారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు గణేష్, కూరెళ్ళ రమేష్ , బండి వెంకటేష్, దాసరి నరేష్, శ్రీకాంత్, ఆనంద్, నాగరాజు, ఆనందం తదితరులు ఉన్నారు.



# వడ్ల కొనుగోలు ప్రక్రియ సులభతరం



**ఆలేరు మే 6 ప్రజా జ్యోతి**

రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం వడ్ల కొనుగోలు ప్రక్రియ సులభతరం చేస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో పిఎసిఎస్ సెంటర్ ను ఆయన పర్యవేక్షించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వడ్లను నేరుగా లారీలకు ఎక్కించి తరలించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇకపై లారీలు సమయానికి అందుబాటులో ఉండేలా చూస్తామని రైతులకు హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. రైతులు కార్మికులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకరయ్య, సీఈవో వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని రైతుల ఆగ్రహం

**మోత్కూరు, మే 6 (ప్రజా జ్యోతి):**

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయకుండా రైతు వారోత్సవాలు ఏమిటని మోత్కూర్ కు వచ్చిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పై, సింగిల్విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో రైతు వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు రైతుల నుండి ఆగ్రహం వ్యక్తం అయింది. దీంతో ఆయన వెంటనే యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి ఫోన్ చేసి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరారు. ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లోకి ఐదు రోజుల్లో నగదు జమ అవుతుందని తెలిపారు. మిల్లర్లు ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఆయన వెంట మార్కెట్ చైర్పర్సన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, కమిషనర్ కే సతీష్ కుమార్, తాసిల్దార్ పి జ్యోతి, ఎంపీడీవో బాలాజీ తదితరులు ఉన్నారు.

## పందులను, మేకలను నియంత్రించాలని

## కమిషనర్ కు వినతి

మోత్కూరు, మే 6 (ప్రజా జ్యోతి):
మోత్కూర్ మున్సిపాలిటీలో విచ్చలవిడిగా సంచరిస్తున్నకాపలా లేని పందులు, మేకలను నియంత్రించాలని కోరుతూ బుధవారం మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ కు తెలంగాణ వినియోగదారుల సంఘాల రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య వినతి పత్రం అందజేశారు. పందులు, మేకల పెంపకం యజమానులు కాపలా లేకుండా రోడ్ల పైకి, గృహాల సమూహం, వ్యవసాయ క్షేత్రంలో తిరగడం వల్ల ఇంటి ఆవరణలో పెంచుకున్న మొక్కలు, వ్యవసాయ క్షేత్రంలో పంటలు తినడం, కళ్ళల్లో ఆరబోసిన ధాన్యం తినడం వలన వ్యవసాయదారులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నదని పెంపకం యజమానుల దృష్టికి పలుమార్లు తీసుకు పోయినప్పటికీ ఫలితము లేకుండా పోయిందని వినతి పత్రంలో పేర్కొన్నారు. కమిషనర్ దృష్టికి తీసుక పోగా వారంలో రోజుల్లో వాటి యజమానులను పిలిపించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఇంద్రల బిక్షం, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ ఛైర్మన్‌గా దామోదర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**- కోర్టు తీర్పుతో పాత కమిటీ పునరుద్ధరణ**



చౌటుప్పల్, మే 6 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఛైర్మన్‌గా చింతల దామోదర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ ఉన్నత న్యాయస్థానం తీర్పు మేరకు పాత కమిటీల పునరుద్ధరణకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో ఈ ప్రక్రియ చేపట్టారు. 2020లో ఎన్నికైన కమిటీలే కొత్త ఎన్నికలు జరిగే వరకు కొనసాగాలని హైకోర్టు స్పష్టం చేసింది. దీనికి అనుగుణంగా జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు చౌటుప్పల్ పీఏసీఎస్ పాలకవర్గం తిరిగి పదవిలోకి వచ్చింది. న్గాని అంజయ్య గౌడ్, ఐతరాజు నర్సిరెడ్డి, గుండెబోయిన రూపమ్మ, దూడల శ్రీకృష్ణ, పుప్పాల వెంకటయ్య, దొడ్డి శ్రీశైలం, బాదె పద్మ, సప్పడి వెంకటరెడ్డి, బంబరాజం సాంబయ్య, పొనుగోటి సుందర్, దాడి బాలరాజు, దుబ్బాక శశిధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొని పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# బస్తాలలో ఎత్తిన ధాన్యాన్ని తరలించాలి

**నాంపల్లి, మే, 06 (ప్రజా జ్యోతి)**

:మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ఐకెపి కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఐ(ఎం)రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సందర్శించడం జరిగింది. ఎండాకాలం మరియు వడగండ్ల వానతో తీవ్ర ఇబ్బందులకు అవస్థలు పడుతూ, లారీలు రాక ఎత్తిన బస్తాలు కూడా అలాగే ఉంటున్నాయని ఆందోళనతో రైతులు ఆవేదన వెళ్లపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ తక్షణమే అధికారులు స్పందించి రైస్ మిల్లర్లతో మాట్లాడి ఎత్తిన ధాన్యాన్ని వెంటనే తరలించాలన్నారు. ఆరుగాలం కష్టపడి శ్రమించి పంట తెస్తే ఆ పంటకు గిట్టుబాటు ధర లేకున్నా మార్కెట్ కొస్తే దోపిడీ చేస్తున్నారని, ఎలాంటి తేమా



లేకుండా  కొనుగోలు చేయాలని, రైస్ మిల్లర్లు సహకరించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, ముఖేష్, రైతులు వెంకటయ్య, సత్తయ్య, అలివేలు, పార్వతమ్మ, నరసింహ, శంకర్, సైదులు రాజేష్, వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు ఇవ్వరు.. ధాన్యాన్ని కొనరు

**అధిక తూకంతో రైతులకు నష్టం కలిగిస్తున్న అధికారులు**

**బోర్ల కింద పండిన ధాన్యం "ఏ రకం" కింద కొనుగోలు చేయాలి**

**గోనే సంచులు, పట్టాలను సరఫరా చేయాలి**

**మరో రెండు నెలలైనా కొనుగోలు పూర్తి కానీ వైనం**

**బిఆర్ఎస్ రాష్ట్ర నేత సుర్వి యాదయ్య గౌడ్ ధ్వజం**

**సంస్థాన్ నారాయణపురం,**

మే 06, (ప్రజాజ్యోతి) : రైతులకు రైతుబంధు సకాలంలో ఇవ్వరు పండిన ధాన్యాన్ని కొనుగోలు చేయరని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుర్వి యాదయ్య గౌడ్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నదని సుర్వి యాదయ్య గౌడ్ విమర్శించారు. బుధవారం సంస్థాన్ నారాయణపురం మండలం గుడిమల్కాపురం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బిఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. రైతులతో హమాలీలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అధిక తూకం వేయడాన్ని నిరసించారు. ఈ మండలంలో రైతులు బోరుబావుల కింద ధాన్యాన్ని పండిస్తారని తెలిపారు. ఈ ధాన్యాన్ని ఏ రకం క్రింద కొనుగోలు చేసి అధిక ధరలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒక్క కొనుగోలు కేంద్రంలోనే 200 కి పైగా ధాన్యం కుప్పలు కనిపిస్తున్నాయని,  మండల వ్యాప్తంగా వేలాది మంది రైతులు ధాన్యం అమ్మకం కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు. తూకాలలోనూ అధికంగా తూకం వేస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. గోనే సంచులు పట్టాల కొరత తీవ్రంగా ఉందన్నారు. వర్షాలు వస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారని వివరించారు. ప్రభుత్వం కనీసం గోలే సంచులు పట్టాలను కూడా



సరఫరా చేయలేని పరిస్థితిలో ఉందని విమర్శించారు. వెంటనే హమాలీల సంఖ్యను పెంచి వెంట వెంటనే కొనుగోలు చేయాలని యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపురం కోతులాపురం గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధగోని శ్రీనివాస్, చిరంజీవి, ఉప సర్పంచ్ పొట్ట నరసింహ గౌడ్, నాయకులు మహేందర్ యాదవ్, సుర్వి లింగస్వామి గౌడ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి హత్య కేసును చేదించిన పోలీసులు

నార్కట్ పల్లి, మే 6  ( ప్రజా జ్యోతి ): మండలం లోనిబ్రాహ్మణ వెల్లంల గ్రామంలో సంవత్సరంనర క్రితం జరిగిన వృద్ధురాలి హత్య కేసు ను పోలీసులు ఛేదించారు .  నిందితుడు కొలను కార్తీక్ (24) ఆరోజు నుండి లియో బైక్ పై పారిపోయి పరారీలో  ఉండడం జరిగింది. ఈరోజు నార్కట్పల్లికి వస్తున్నాడన్న సమాచారంతో
లి 1.18 లక్షల రూపాయల అప్పుతీర్చమని ఒత్తిడి చేస్తున్నదన్న కోపంతో రెబ్బ జానకమ్మ (72) వృద్ధ మహిళను హత్య చేసి ఆమెపై ఉన్న బంగారం నగలను దొంగిలించిన అదే గ్రామానికి చెందిన నిందితుడు కొలను కార్తిక్ (24). ఆరోజు నుంచి పరారీలో ఉన్న కార్తిక్ ఈ రోజు గ్రామానికి వస్తున్నాడన్న సమాచారంతో నార్కట్  పల్లి లో  పోలీసులు అరెస్టు చేశారు.నేరంలో ఉపయోగించిన హోండా లియో బైక్ను స్వాధీనపరచుకొని సీజ్ చేయడం జరిగింది. నిందితుని రిమాండ్కు తరలిస్తున్నట్టు నల్లగొండ డిఎస్పి కొలను శివరామిరెడ్డి



వివరించారు. కేసును చాకచక్యంగా చేదించిన నార్కెట్పల్లి నాగరాజు, ఎస్సై విష్ణు టీం ను నల్లగొండ ఎస్పీ శరత్చంద్ర పవర్ అభినందించారు.నేరంలో ఉపయోగించిన హోండా లివో బైక్ సీజ్ చేసి నిందితున్ని రిమండ్ కి తరలిస్తున్నట్లు వివరాలు వెల్లడించిన నల్లగొండ డిఎస్పీ కొలను శివరాం రెడ్డి, కేసును చేధించిన నార్కట్ పల్లి సిఐ నాగరాజు, ఎస్ఐ విష్ణు టీం ను ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అభినందించారు.

# ట్రాఫిక్ సురక్షిత మళ్లింపుకు చర్యలు చేపట్టిన పోలీసులు

**యూటర్న్ వద్ద కోన్స్ ఏర్పాటు, నిరంతర గస్తీ**

**మిర్యాలగూడ, మే 06,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలో ప్రధాన సమస్యగా ఉన్న ట్రాఫిక్ సమస్యను ప్రక్షాళన చేసేందుకు బుధవారం ట్రాఫిక్  ఎస్ఐ సి హెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు చర్యలు చేపట్టారు. పట్టణం నడిబొడ్డు నుండి కోదాడ - జడ్చర్ల జాతీయ రహదారి వెళుతుండటంతో నిబంధనల మేరకు రోడ్డు మధ్యలో డివైడర్స్ ఏర్పాటు చేస్తున్నారు. దీంతో రాజీవ్ చౌరస్తా నుండి ఫ్లైఓవర్ వరకు గతంలో ఉన్న యూటర్న్ లను మూసివేసి బస్టాండ్ ఎదురుగా, మోర్ మార్కెట్ వద్ద, గణేష్ మార్కెట్ వద్ద యూటర్న్ లను ఏర్పాటు చేశారు. జనాలకు ఇవి కొత్తగా ఉండటంతో కొద్దిరోజులుగా తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడ్డాయి. గమనించిన స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ సూచన మేరకు పోలీసులు ఆయా కూడళ్ల వద్ద యూటర్న్ సులభంగా తీసుకునేందుకు, ట్రాఫిక్ నిలిచిపోకుండా ఉండేందుకు వన్ వే యు టర్న్ కోన్స్ ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ పోలీసులు నిరంతరం విధుల్లో ఉండి వాహనాల రద్దీ ను క్రమబద్ధీకరిస్తుండటంతో బుధవారం ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్యలు కొంత ఊరట ఇచ్చాయి. ఈ విధానానికి వాహనదారులు అలవాటు పడితే ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉండదని ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. మరిన్ని ఏర్పాట్లతో త్వరలోనే పట్టణ ట్రాఫిక్ సమస్యను క్రమబద్ధీకరిస్తామంటూ తెలిపారు.



# రైతులను ఇబ్బంది పెట్టకుండా సహకార సంఘాలు రుణాలను అందజేయాలి...! - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





**మిర్యాలగూడ,మే 06,( ప్రజాజ్యోతి ):**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రానున్న ఖరీఫ్ సీజన్లో దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలు అందజేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -99లో రైతు వారోత్సవాలలో భాగంగా స్థానిక మండల పరిషత్ ఆవరణలోని రైతు వేదికలో సహకార శాఖ ఆధ్వర్యంలోనిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సహకార రుణాల ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అర్హులైన సన్న, చిన్న కారు రైతులకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్పీఓల ద్వారా సేవలందించాలన్నారు . ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ సజావుగా జరిగేలా మార్కెటింగ్ శాఖ పర్యవేక్షించాలని ఆయన కోరారు. ప్రస్తుత రబీ సీజన్లో రానున్న ఖరీఫ్ సీజన్లో దాన్యానికి మద్దతు ధర వచ్చేలా మార్కెటింగ్ శాఖ పర్యవేక్షణఉండాలన్నారు. అతి తక్కువ వడ్డీపై 9లక్షల నుండి 30లక్షల రూపాయలవరకు వివిధ రకాల రుణాలు సహకార బ్యాంకులు ఇస్తున్నాయని డివిజన్ సహాయ సహకార అధికారి కృష్ణనాయక్ తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ గ్రేడ్ ఒన్ కార్యదర్శి వెంకన్న, కేంద్ర సహకార బ్యాంకు మేనేజర్లు కె. అలివేలు, సుగుణకుమార్, సంఘాల సిఇఓల సంఘం జిల్లా అధ్యక్షుడు పడిగపాటి వెంకట్ రెడ్డి, సిఇఓలు వెంకట్ రెడ్డి, సతీష్, సైదులు, రోహిత్, ఎఇఓలు ఎండి.షఫీ, ఎ.సైదులునాయక్, రమేష్ నాయక్ లు పాల్గొన్నారు.

# పింఛన్ బాంచన్... కళ్ళు పోయిన కబోది

## కలెక్టర్ మానవా దృక్పథంతో స్పందిస్తేనే సమస్యకు పరిష్కారం

**రాజాపేట, మే 6(ప్రజా జ్యోతి )**

ఒకప్పుడు మంచిగ బతికాడు.. సర్పంచ్ గా పోటీ చేసి ఓటమిపాలయ్యాడు. కాలక్రమేన అప్పుల ఊబిలోకి నెట్టివేయబడి దీన స్థితిలోకి చేరుకున్నాడు. మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన పవర్ లూమ్ కార్మికుడు మద్ది జనార్ధన్ ప్రస్తుతం దిన దిన గండంగా బతుకుతున్నాడు. గతంలో భార్య చంద్రకళతో పాటు నలుగురు కుమార్తెలు. తనకున్న దాంట్లో నలుగురు కుమార్తెల వివాహం జరిపించారు. వారు వేర్వేరు ప్రాంతాల్లో ఉంటున్నారు. బతుకుదె రువుకు రెండు దశాబ్దాల క్రితం భువనగిరికి వలస వెళ్లాడు. అక్కడే అద్దెకు ఉండి జీవనం సాగిస్తున్న తరుణంలో భార్య చనిపోయింది. మూడేళ్ల క్రితం స్వగ్రామానికి తిరిగి వచ్చి పెంకుటింట్లో ఉంటున్నాడు. భువనగిరిలో ఉంటున్న క్రమంలో మంజూరైన ఆసరా పింఛను సొమ్ముతో బతుకుతున్నాడు. కాలక్రమేణా కంటిచూపు కోల్పోవడం, చెవులు వినపడకపోవడం, అప్పుడప్పుడు మతిస్థిమితం తప్పడంతో కష్టాలు మొదలయ్యాయి.



**చూపు పోయి... పెన్షన్ పోయి..**

జనార్ధన్ దీనస్థితికి చలించిన స్థానికులు తలా ఇంత పోగుచేసి రూ.60 వేలతో కంటి చికిత్సకు హైదరాబాద్లోని ప్రైవేటు ఆసు పత్రికి తీసుకెల్లారు. కళ్లను పరీక్షించిన అక్కడి వైద్యులు నరాలు పూర్తిగా చచ్చుబడి పోయా యని, శాశ్వతంగా కంటి చూపు రాదని తేల్చిచెప్పారు. కంటిచూపు లేని కారణంగా మూడు మాసాల పాటు పింఛను సొమ్ము భువనగిరికి వెళ్లి తెచ్చుకోవడా నికి వీలు కాలేదు. తపాలాశాఖ కార్యాలయానికి వెళ్లి పింఛను సొమ్ము కోసం వాకబు చేయగా వరసగా మూడు నెలల పింఛను సొమ్ము తీసు కోని కారణంగా ఖాతా నెంబరు 408346లో జమ కావడం లేదు. 80 ఏళ్ల వయసులో చూపు కోల్పోయి పింఛన్ పునరుద్ధరణ కొరకు కోసం ఏ కార్యాలయానికి తిరగాలో తెలియక, యూడి ఐ డి సర్టిఫికెట్ ఎలా తీసుకోవాలో తెలియక తన వారి సాయం లేక అయోమయంలో బతుకుతున్నాడు. పెన్షన్ ఉన్న ఒక్క ఆధారం కోల్పోవడంతో ఆయన పరిస్థితి దయనీయంగా మారింది. స్థానికులతో పాటు లక్ష్మి ఏడాదిగా భోజనం అందిస్తున్నారు. కలెక్టర్ స్పందించి మానవా దృక్పథంతో దివ్యాంగ లేదా వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని చల్లూరు వాసులు కోరుతున్నారు.

# నాలుగు కంపెనీల పేరున వెంచర్ మంజూరి అయిన ఉత్తర్వులు...

**గ్రామపంచాయతీ జారీ చేసిన నోటీసు.**

**డిటిసిపి చరిత్రలో అయిన మొదటి వెంచర్.....**

**ఒక్కరు కాదు నాలుగు కంపెనీలు...**

**అక్రమ వెంచర్ పై యదేచ్చగా అబద్ధాలు.....**

**ఆధారాలు ఇవ్వకుండా దాగుడుమూతలు.....**

**600 మంది అమాయకుల నుండి రూ.100 కోట్లు స్వాహా.......**

రాజాపేట, మే 6 (ప్రజా జ్యోతి ) రాజాపేట మండలం చల్లూరు రెవెన్యూ పరిధిలోని 322 సర్వే నెంబర్ లో మూడు కంపెనీల పేర్లతో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేని 600 ప్లాట్లు చేసి అమాయకుల నుండి 100 కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసి మోసం చేసినారు. గత నెల 21వ తేదీ సంబంధిత వ్యక్తులమని చెబుతూ మీడియా ముందుకు వచ్చిన పలువురు ఎలాంటి పత్రాలు చూపకుండా మాట్లాడడంతో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా క్రషర్ వెంచర్ కొనసాగుతున్నట్లు అందరూ నిర్ధారించుకున్నారు. 600 ప్లాట్లను విక్రయించి సుమారు 100 కోట్ల రూపాయలు కాజేసినట్లు దీంతో సొంత ఇంటి కల నెరవేరేందుకు నానా తిప్పలు పడి డబ్బులు చెల్లించిన 600 కుటుంబాలు రోడ్డున పడినట్లు అర్థమవుతుంది. కాగా చల్లూరు అక్రమ క్రషర్ వెంచర్లపై ఉన్నత స్థాయి అధికారులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

**రోడ్డున పడ్డ 600 మంది పేదలు :**


రాజాపేట మండలం చల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని 322 సర్వే నెంబర్ లో ప్లాట్లు కొనుగోలు చేసారు. ఈ లేఅవుట్ మొత్తం సుమారు 70 ఎకరాలు 24 సెంట్ల విస్తీర్ణంలో ఉండగా, 322/4/జె ఏ /7, 322/4/జె ఏ /8, 322/4/జె ఏ /9, 322/4, 211/322/4/సి హెచ్ ఏ , 55, 56, 32/ఏ 27, 30/ఏ /2, 207, 322/4. సర్వే నెంబర్లలో విస్తరించి ఉంది. హైకోర్టు ఆదేశాల మేరకు ఇట్టి అక్రమ లే అవుటు పూర్తి విచారణ అనంతరం 24 జనవరి 2026 టి ఎల్ పి నెంబర్ 112/2019 హెచ్. లేఅవుట్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ప్రాజెక్టులో శ్రీ కన్‌స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్, ఆర్.ఆర్ హై ఎనర్జెటిక్స్ లిమిటెడ్, శ్రీకర్ హోమ్స్ సంస్థలు, సిహెచ్ శ్రీకృష్ణ రాజేశ్వరి లు భాగస్వామ్యంగా ఉన్నట్లు సమాచారం.తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 నిబంధనలు, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు లేఅవుట్ అమలు చేయాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు సూచనలు జారీ చేశారు. గ్రామపంచాయతీ ద్వారా నోటీసులు జారీ చేసినప్పటికీ సంబంధిత నాలుగు కంపెనీల వారు స్పందించలేదు.

**అనుమతి లేని ప్లాట్ల విక్రయం.....**

రాజపేట మండలం చల్లూరు రెవెన్యూ పరిధిలోని 322 సర్వే నెంబర్ లో గల అక్రమ వెంచర్ల లోని ప్లాట్లను ప్రభుత్వ అనుమతి లేకపోయినప్పటికీ విక్రయిస్తున్నారు. చల్లూరు గ్రామపంచాయతీ కార్యదర్శి గత ఏడాది మార్చి 20వ తేదీన జారీ చేసిన నోటీసు ప్రకారం 32 సర్వేనెంబర్ లో గల శ్రీకర హోమ్స్, డెవలప్మెంట్ కంపెనీ, శ్రీని డెవలపర్స్, శ్రీ కన్స్ట్రక్షన్స్, సిహెచ్ శ్రీకృష్ణ రాజేశ్వరి లు లేఅవుట్ రెండు సంవత్సరాల కాల పరిమితి ముగిసినందున రెన్యువల్ చేసుకోవాలని కోరారు. కాగా ఇప్పటివరకు సదరు లేఅవుట్ నిర్వాహకులు నోటీసును అందుకొని ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్లాట్ల విక్రయాన్ని అక్రమ పద్ధతిలో చేస్తూ అమాయకులైన వారిని మోసం చేస్తూ వస్తున్నారు. ఈ విషయంపై సదరు లేఅవుట్ నిర్వాహకులు తప్పుడు ప్రచారం చేస్తూ అనుమతులు ఉన్నాయంటూ ప్లాట్లు కొనే వారిని మోసం చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందించకపోతే మరికొందరు అమాయకులు ఆర్థికంగా నష్టపోనున్నారు.



GOVERNMENT OF TELANGANA



గ్రామ పంచాయతీ కార్యాలయం :: చల్లూరు

మండలం: రాజాపేట జిల్లా: యాదాద్రి భువనగిరి

# పూరి గుడిసెలు పోయి.. అందరికీ డాబా ఇళ్లు రావాలన్నదే ఆశయం

### పార్టీలకు అతీతంగా, అర్హత ప్రాతిపదికగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు

### - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### పలు గ్రామాల్లో ఇందిరమ్మ గృహాల ప్రారంభం





**మిర్యాలగూడ, మే 06,( ప్రజాజ్యోతి ):**

నియోజకవర్గంలో పూరి గుడిసెలు, పాత మట్టి మిద్దెలు పోయి ప్రతి పేదవారికి డాబా ఇల్లు అందాలన్నదే తన ఆశయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్ళను ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్ తో కలిసి



ప్రారంభించారు. మిర్యాలగూడ మండలంలోని తడకమళ్ళ, దామరచర్ల మండలంలోని కేజేఆర్ కాలనీ గ్రామాలలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇళ్ల ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు ఆయా గ్రామాలలోని మహిళలు ఇందిరమ్మ చీరలు కట్టి మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ సొంతింటి కలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ పేద ప్రజల ఆత్మ గౌరవం నిలిపేందుకు పార్టీలు కులమతాలకతీతంగా కేవలం అర్హత ప్రాతిపదికగా ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తున్నామన్నారు. గత పదేళ్లుగా పాలకుల నిర్లక్ష్యంతో ఇల్లు లేక ఇబ్బందులు పడ్డ నిరుపేదలకు నేడు శాశ్వత నివాసం లభించింది అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, మిగిలిన అర్హులైన వారికి కూడా త్వరలోనే ఇల్లు అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరికి గూడు నీడ కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే సీఎం రేవంత్ రెడ్డి నిరుపేదల సంక్షేమం కోసం పాటుపడుతున్నారు అన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ సన్న బియ్యం రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి వినూత్న పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వానికి పేద ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని, అనునిత్యం ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మేకల సైదులు, ధనావత్ సిద్దు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాయం ఉపేందర్ రెడ్డి,

# జనగణన లో భాగంగా గృహ గణన చేపట్టాలి

### - తహసిల్దార్ పి. శ్రీనివాస్

మిర్యాలగూడ,మే 06,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండల పరిధిలో జనాభా గణనలో గృహగణన -2026 లో భాగంగా సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు గణన సామాగ్రిని తహసీల్దార్ పి. శ్రీనివాస్ బుధవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపంచాయతీలలో గృహ వివరాలు సేకరణ నమోదుకై 20 మంది సూపర్వైజర్లు, 120 మందిఎన్యూమరేటర్లను నియమించినట్టు ఆయన తెలిపారు. 157 హౌజ్ బ్లాకుల్లగా ఏర్పాటు చేసి ఆయా బ్లాకుల్లో ఎన్యూమరేటర్లను ఏర్పాటు చేసి ముందు గృహగణన చేసిన అనంతరం జనాభా గణన ఉంటుందన్నారు. ప్రతి ఆవాసాన్ని సందర్శించి గణన చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సహాయ గణాంక అధికారి పి.రవీందర్ రెడ్డి ఉన్నారు.




# విధేయతకు పట్టాభిషేకం, పోరాట యోధుడికి సముచిత గౌరవం!

**ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో దక్కిన పదవి..**

**కోదాడ రూరల్, మే 6( ప్రజాజ్యోతి ):**

రాజకీయాల్లో పదవులు రావడం వేరు, ఆ పదవికి ఒక వ్యక్తి వల్ల గౌరవం రావడం వేరు. మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండాను భుజాన మోస్తూ, కష్టకాలంలోనూ పార్టీ వెంటే నడిచిన నిఖార్సైన నాయకుడు, కార్యకర్తల మనిషి దొంగరి వెంకటేశ్వర్లు నేడు తెలంగాణ రాష్ట్ర పెటిక కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టబోతున్నారు. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి కార్పొరేషన్ చైర్మన్ వరకు ఆయన సాగించిన ప్రయాణం ఎందరో రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకం.రాజకీయాల్లో నిలకడ, నాయకత్వం పట్ల విధేయత ఉంటే ఏదో ఒక రోజు సముచిత గౌరవం దక్కుతుందని దొంగరి వెంకటేశ్వర్లు నిరూపించారు. సుమారు 30 ఏళ్లుగా కాంగ్రెస్ జెండాను గుండెల్లో నింపుకొని, పార్టీ కష్టకాలంలో ఉన్నా, అధికారంలో ఉన్నా వెరవక పనిచేసిన ఆయనను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

ఉత్తమ్ - పద్మావతి రెడ్డిల ఆశీస్సులతో..

మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి అత్యంత ఆప్తుడిగా, హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గంలో ఆయన వేసే ప్రతి అడుగులో వెన్నంటి ఉండే 'కుడి భుజం'గా డీవీకి పేరుంది. కోదాడ ఎమ్మెల్యే నలమాడ పద్మావతి రెడ్డి ఎన్నికల్లోనూ, నియోజకవర్గ అభివృద్ధి పనుల్లోనూ ఆయన క్రియాశీలక పాత్ర పోషించారు. పార్టీ పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధతను గుర్తించి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా చొరవ తీసుకుని ఈ కీలక పదవి దక్కేలా చేశారని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

మూడు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం,విధేయతకు మారుపేరు

?దొంగరి వెంకటేశ్వర్లు ప్రస్థానం సామాన్యంగా మొదలై అసామాన్యంగా ఎదిగింది. కాంగ్రెస్ పార్టీకి కంచుకోట లాంటి కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో పార్టీ ఏ కష్టంలో ఉన్నా ఆయన వెనకడుగు వేయలేదు. ముఖ్యంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి అత్యంత ఆప్తుడిగా, ఆయన వేసే ప్రతి అడుగులో వెన్నంటి ఉండే 'కుడి భుజం'గా డీవీకి పేరుంది. జిల్లా రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న వెంకటేశ్వర్లు, పిసిసి డెలిగేట్‌గా కూడా పార్టీ అధిష్టానం వద్ద ప్రత్యేక గుర్తింపు పొందారు. పార్టీ క్రమశిక్షణను జవదాటకుండా, నాయకత్వం పట్ల పూర్తి విశ్వాసంతో పనిచేయడమే ఈ రోజు ఆయనను ఈ స్థాయికి చేర్చింది.ఈ పదవి దక్కడం వెనుక మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి అనిర్వచనీయం. తనను నమ్మి మూడు దశాబ్దాలుగా వెన్నంటి ఉన్న తన 'కుడి భుజం' దొంగరి వెంకటేశ్వర్లు కి తగిన గుర్తింపు ఉండాలని మంత్రి పట్టుబట్టారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి, డీవీ పార్టీ కోసం చేసిన త్యాగాలను,పెటిక కార్పొరేషన్ సాధన కోసం సాగించిన పోరాటాలను వివరించి, ముఖ్యమంత్రిని ఒప్పించి, మెప్పించి ఈ పదవిని సాధించారు. ఒక నాయకుడు తన అనుచరుడిని ఏ విధంగా గౌరవిస్తారో చెప్పడానికి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ విషయంలో చేసిన కృషి ఒక నిదర్శనం. ఈ సందర్భంగా దొంగరి వెంకటేశ్వర్లు (డీవీ ) మాట్లాడుతూ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెటిక కులస్తుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తానని డీవీ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందేలా చూడటమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. డీవీ నియామకంతో హుజూర్నగర్,కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ?"సామాన్య కార్యకర్త నుండి రాష్ట్ర స్థాయి పదవి వరకు నా ప్రయాణం పార్టీ పట్ల ఉన్న నిబద్ధతకు సాక్ష్యం. సీఎం రేవంత్ రెడ్డి ని మెప్పించి నాకు ఈ అవకాశం ఇప్పించిన నా రాజకీయ గురువు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అన్నారు.

